


# సాయి సూర్య

నల్గొండ, సూర్యపేట, యాదాద్రి

బుధవారం 22 జనవరి 2025 | పేజీలు : 8




4లో

## యరగండ్లపల్లి ఉపాధ్యాయుడు మూర్తికి అరుదైన అవకాశం

## దావోస్‌లో తెలంగాణ పెట్టుబడుల వేట

4లో



# అలకనంద ఆస్పత్రిలో అక్రమంగా ఆపరేషన్లు



- కిడ్నీ రాకెట్ దొంగలు..
- ఇతర రాష్ట్రాల నుంచి పేషెంట్ల తరలింపు
- విశ్వసనీయ సమాచారంతో అధికారుల దాడులు
- ఆస్పత్రి సీజ్, డాక్టర్‌పై చర్యలకు సిద్ధం
- ఇబ్రహీంపట్నంలో నియోజకవర్గం లో ఆర్ఎంపీ వైద్యుల ఇష్టారాజ్యం
- చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్




రంగా రెడ్డి,సూర్య న్యూస్ ప్రతి నిధి : కాసులకు కక్కుర్తి పడి ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు వ్యతిరేకంగా కిడ్నీలు మార్పిడి చేస్తున్న సంఘటన మంగళవారం సరూర్ నగర్ డివిజన్ పరిధిలోని డాక్టర్స్ కాలనీలో గల అలకనంద మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో వెలుగుచూసింది. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన నలుగురిని తీసుకువచ్చి కిడ్నీలు మార్పిడి చేస్తున్నారు. స్థానికంగా ఉండే కొన్ని ఆసుపత్రులతో కుమ్మక్కై అమాయకుల్ని ఆసరాగా చేసుకొని కిడ్నీలను మార్పిడి చేస్తూవాటిని అమ్ముకుని లక్షలలో డబ్బులు దండుకుంటున్నారు. అక్రమంగా ఆపరేషన్లు చేస్తున్నారన్న విశ్వసనీయ సమాచారంతోని రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అధికారులు దాడులు నిర్వహించారు. ఉజ్బెకిస్తాన్ లో చదివిన డాక్టర్ పేరిట పర్మిషన్ ఉండగా ఒక ఫిజీషియన్, ఒక ప్లాస్టిక్ సర్జన్ ప్రాక్టీస్ చేసుకోవడానికి అనుమతి ఉన్నది. యూరాలజిస్ట్ డాక్టర్ పర్మిషన్ ఆసుపత్రికి లేదు. దీంతో అలకనంద ఆస్పత్రిని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సీజ్ చేశారు. డాక్టర్లు పరారీలో ఉండగా అలకనంద హాస్పిటల్ ఎండి సుమంత్ చారీని, ఆసుపత్రి సిబ్బందిని సరూర్ నగర్ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టి అరెస్ట్ చేశారు. బాధిత రోగులను హుటాహుటిన అక్కడ నుంచి గాంధీ ఆస్పత్రికి తరలించి, వైద్యం అందిస్తున్నారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అనుమతి లేకుండా, అక్రమంగా ఆపరేషన్లు చేస్తే సహించేది లేదన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఆస్పత్రులను ఉపేక్షించేది లేదన్నారు. అవసరమైతే ఆయా డాక్టర్లపై చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు .వైద్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. డిప్యూటీ డీఎంహెచ్ వో గీతా, సరూర్ నగర్ పి హెచ్ సి వైద్యురాలు అర్చన, ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్, ఏసీపీ కృష్ణయ్య, సరూర్ నగర్ సీఐ సైదిరెడ్డి, సెక్టార్ ఎస్ఐ లక్ష్మణ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ గుండాల రాజ్యం

### ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



సూర్యాపేట,సూర్య న్యూస్ :నల్లగొండ జిల్లాలో పోలీస్, కాంగ్రెస్ గుండాల రాజ్యం నడుస్తుందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సహా పార్టీ శ్రేణుల అరెస్ట్ పై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మంత్రి వెంకట్ రెడ్డికి కేటీఆర్ ఫోబియా పట్టుకుంది. కేటీఆర్ ఫొటోచూసినా గులాబీ రంగు చూసినా వెంకట్ రెడ్డికి భయమవుతున్నదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఫ్లెక్సీలను వదిలి కావాలనే మున్సిపాలిటీ అధికారులు బీఆర్ఎస్ ఫ్లెక్సీలు చించేశారు. మంత్రి వెంకట్ రెడ్డి సోయిలో లేకుండా ఇచ్చిన ఆదేశాలను అమలు చేస్తున్నారని ఆరోపించారు. వెంకట్ రెడ్డి మాటలు విని డ్యూటీ చేస్తే అధికారులు ఇబ్బందులు పడుతారన్నారు. పోలీస్ రాజ్యం అమలు చేస్తే చూస్తూ ఊరుకోం. పాలన ఇలానే కొనసాగితే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.. కాంగ్రెస్ రహిత తెలంగాణా కోసం నల్లగొండ నుంచే ఉద్యమం మొదలవుతుందన్నారు. కాంగ్రెస్ హఠావో తెలంగాణా బచావో నినాదం మొద లైంది. గుర్తుపెట్టుకోండి ..ఇప్పటికైనా మారకపోతే కాంగ్రెస్ మూల్యం చెల్లించక తప్పదన్నారు. గ్రామ సభల్లో కాంగ్రెస్ నిజ స్వరూపం బయటపడుతుంది. రెండు సార్లు ప్రజల దరఖాస్తులు తీసుకుని బుట్టదాఖలు చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ మోసాల పై ప్రజల తిరుగుబడటం ఖాయమన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

## మాజీ ఎంపీటీసీ రాణి రాజు నాయక్

కొండమల్లేపల్లి ( కేశ్య తండా ):సాయి సూర్య న్యూస్‌బీ జనవరి 21 గ్రామ సభలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు పథకాలలో ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా పథకాల అమలులో భాగంగా కేశ్య తండా గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ గారి సహకారంతో కొండా మల్లేపల్లి మండలం అభివృద్ధి పథంలో నడిస్తుందని గ్రామ సభలో గ్రామస్తులు పాల్గొని సంతోషం వ్యక్తం చేయడం జరిగింది.



ఎందుకంటె గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలనుండి నుండి మాకు రేషన్ కార్డులు ఇవ్వలేదు,ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వలేదు,రైతు రుణ మాఫీ పూర్తి స్థాయిలో చేయలేదు,భూమి లేని రైతు కూలీలను గత బిఆర్ఎస్ ప్రభుత్వంకు గుర్తుకు రాలేదని వాపోయారు. కానీ బిఆర్ఎస్ నాయకులకు ,ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే ఊరుకోమని కోల్మంతల్ పహాడ్ మాజీ ఎంపీటీసీ రాణి రాజు నాయక్ మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ వడ్డీ కే సరిపోయిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో చేసిన మొత్తం 2,00,000 లక్షలు మాఫీ అయిందన్నారు. 95 % మాఫీ అయిందని మా వద్ద ఆధారాలు ఉన్నాయన్నారు. గ్రామ సభలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నాలుగు పథకాలలో ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు వారు జాబితాలో పేర్లు లేకుంటే దరఖాస్తూ ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ నాయకులకే పథకాలు అందుతున్నాయానే ఆరోపణ చేసే ముందు వారి పేర్లను ముందుగా బయటపెట్టాలన్నారు. లేని పక్షంలో క్షమాపణ కోరాలన్నారు.

# అలకనంద ఆస్పత్రిలో అక్రమంగా ఆపరేషన్లు







**(మొదటి పేజి (తరువాయి)**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోనూ...ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో కొందరు ఆర్ఎంపీ డాక్టర్లు కాసుల కక్కుర్తితో పేద ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతూ అందిన కాడికి దండుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. సరైన వసతులు, అర్హతలేని డాక్టర్లతో వైద్యం నిర్వహిస్తున్న పలు క్లినిక్‌లకు గతంలో నోటీసులు ఇచ్చి సీజ్ చేశారు. కానీ రాజకీయ పలుకుబడి, ఇతరత్రా ఒత్తిళ్లతో కొన్నిరోజులకే ఆ క్లినిక్‌లన్నీ మళ్లీ తెరచుకున్నాయి. కాగా ఇటీవల ఓ క్లినిక్‌లో కాలం చెల్లిన పరికరాలతో,

వాటికి ఎలాంటి అనుమతులు లేకుండా వైద్యం చేయడంతో ఓ వ్యక్తి ప్రాణాల మీదకు వచ్చిన సంగతి వెలుగులోకి వచ్చింది. అధికారులు తూతూమంత్రంగా తనిఖీలు నిర్వహించి, నోటీసులతో సరిపెడుతున్నారన్న ఆరోపణలు విన్పిస్తున్నాయి. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ వ్యాప్తంగా తనిఖీలు పకడ్బందీగా నిర్వహించి, నకిలీ డాక్టర్లు, హాస్పిటళ్లను మూసివేయాలని ప్రజలు కోరుతున్నారు.

## అర్హులైన అభ్యర్థులకు పథకాలు అందడం లేదు

### - మాదగోని వెంకన్న గౌడ్



చండూర్ జనవరి 21 (సూర్య న్యూస్):
చండూర్ మండలం పరిధిలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన బీజేపీ ఓబిసి మోర్చా చండూరు మండల అధ్యక్షులు మాదగోని వెంకన్న గౌడ్ మాట్లాడుతూ... గ్రామ సభలు పెట్టి ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారులను ప్రకటించడం గ్రామాలలో కలిసిమెలిసి ఉన్నటువంటి ప్రజల మధ్య విభేదాలు సృష్టించడమే తప్ప అసలైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు చేరవేయడంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఎక్కడ చూసినా ఘర్షణ వాతావరణం కనిపించింది కానీ గ్రామ సభలు సజావుగా జరగలేదని అన్నారు.

## సంక్షేమ పథకాలకై గ్రామసభల్లో దరఖాస్తులు చేసుకోండి.

### నాంపల్లి ఎంపీడీఓ మేరీ స్వర్ణకుమారి.



నాంపల్లి సూర్య జనవరి 21నాంపల్లి మండలంలో ని స్వాములవారి లింగోటం గ్రామంలో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో ఎంపీడీవో స్వర్ణ మేరికుమారి హాజరై మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో ప్రజలు ఆందోళన చెందవద్దని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. మొత్తం దరఖాస్తులు 150 దరఖాస్తులు వచ్చాయని అన్నారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు దామెర దేవేందర్ పంచాయితీ కార్యదర్శి వినయ్ కుమార్ మాజీ సర్పంచ్ అంగిరేకుల పాండు, ఏడుదొడ్ల మీనారెడ్డి, మేడిపల్లి ప్రవీణ్, దుబ్బ జనార్ధన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల అవసరాలను గుర్తించి తక్షణ ఆర్థిక సహాయం అందజేయఅర్హులైన అభ్యర్థులకు పథకాలు అందడం లేదు

### - మాదగోని వెంకన్న గౌడ్



చండూర్ జనవరి 21 (సూర్య న్యూస్): చండూర్ మండలం పరిధిలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన బీజేపీ ఓబిసి మోర్చా చండూరు మండల అధ్యక్షులు మాద ్గోని వెంకన్న గౌడ్ మాట్లా డుతూ... గ్రామ సభలు పెట్టి ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారులను ప్రకటించడం గ్రామాలలో కలిసిమెలిసి ఉన్నటువంటి ప్రజల మధ్య విభేదాలు సృష్టించడమే తప్ప అసలైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు చేరవేయడంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఎక్కడ చూసినా ఘర్షణ వాతావరణం కనిపించింది కానీ గ్రామ సభలు సజావుగా జరగలేదని అన్నారు.

# అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

### చింతపల్లి బిజెపిమండల అధ్యక్షుడు సముద్రాల నగేష్.



చింతపల్లి, సూర్య న్యూస్ ప్రతినిధి జనవరి 21
భారతీయ జనతా పార్టీ చింతపల్లి మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు చింతపల్లి ఎంపీడీవో కార్యాలయం ముందు అర్హులందరికీ సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయాలని నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం మండల అభివృద్ధి అధికారికి పలు సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏ టీ కృష్ణ, బిజెపి రాష్ట్ర నాయకులు నక్క వెంకటేష్ యాదవ్, విచ్చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, మంజూరు చేయాలని, రైతులందరికీ రైతుబంధు ఇవ్వాలని అలాగే కౌలు రైతులు అందరికీ కూడా ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా సంవత్సరానికి 12000 రూపాయలు ఇవ్వాలని,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చెప్పినటువంటి ఆరు గ్యారెంటీలు సక్రమంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న స్థానిక ఎలక్షన్లలో గ్రామ గ్రామాన కాంగ్రెస్ లీడర్లని నిలదీస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కుక్కడపు రామ కృష్ణ, వెన్నం శేఖర్, ఎండి. జహంగీర్,బొడ్డు మహేష్,
మోర వెంకటరమణ, గొడుగు శ్రీనివాస్,కుందేల శ్రీశైలం, బిక్కు,భాస్కర్, అభినవ్, కుంభం శ్రీనివాస్ రెడ్డి,భీమేష్, మల్లేష్, రాజు, లక్ష్మణ్,తదితర కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## జిల్లా మరియు మండల విద్యాధికారి ఆదేశాల మేరకు బడి ఈడు పిల్లలను విద్యాసంస్థలకు పంపించే ప్రత్యేక సర్వే

కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ జనవరి 21కొండ మల్లేపల్లి మండల పరిధిలో బడి బయట ఉండే పిల్లలను గుర్తించే ప్రత్యేక డ్రైవ్ లో బాగంగా సర్వేను జనవరి 10 నుంచి 25 వరకు నిర్వహించబడుతుంది, ఇందులో బాగంగా ప్రత్యేకంగా బడి ఈడూ, బడికి దూరంగ ఉంటున్న పిల్లలను గుర్తించి, దగ్గరలో ఉండే బడిలో చేర్పించాలని జిల్లా అధికారుల మరియు మండల విద్యాధికారి గార్ల ఆదేశాలతో ఇటుక బట్టిల దగ్గర ఉండే పిల్లలను గుర్తించి దగ్గరలో ఉండే పాఠశాలలో చేర్పించాలని సర్వే నిర్వహిస్తున్నారు,,సర్వే చేస్తున్న వారు జమీర్ హుస్సేన్ మరియు శివ శంకర్ ఇట్టి సర్వేలో పాల్గొంటున్నారు.



# ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం అమూల్యమైనదే

- గత పాలకులంతా కాంగ్రెస్ పార్టీలోని వారే.
- అభివృద్ధి అంతా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం
- దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్.



చింతపల్లి, సూర్య న్యూస్ ప్రతినిధి జనవరి 21 ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నిరంతరం ప్రజలకు సేవలందించడం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పేర్కొన్నారు. మంగళవారం చింతపల్లి మండల పరిధిలోని పలు గ్రామాల అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గం లోని 107 మంది బాధితులకు 40 లక్షల 13వేల రూపాయల సీఎం సహాయ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. సీఎం సహాయ నిధి ద్వారా అనేక నిరుపేద పేద కుటుంబాలు మేలు చేకూర్తుందని ఆయన పేర్కొన్నారు. నిరుపేదల అవసరాలను గుర్తించి తక్షణ ఆర్థిక సహాయం అందజేయడం తెలంగాణ రాష్ట్రంలోని ప్రత్యేకమైన సహాయ విధానం అన్నారు. నేటి నుండి జరిగే గ్రామ సభల ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వం అందించే ప్రతి ఒక్క ప్రభుత్వ పథకాన్ని నిరుపేదలకు అందించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి,మాజీ ఎంపిపి కొండూరు భవాని పవన్ కుమార్, మాజీ జెడ్పిటిసి జటావత్ హరి నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంగిరేకుల నాగభూషణం, తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, గుండ్లపల్లి నర్సిరెడ్డి, పలు గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.డం తెలంగాణ రాష్ట్రంలోని ప్రత్యేకమైన సహాయ విధానం అన్నారు. నేటి నుండి జరిగే గ్రామ సభల ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వం అందించే ప్రతి ఒక్క ప్రభుత్వ పథకాన్ని నిరుపేదలకు అందించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ముందుకు వెళు ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి,మాజీ ఎంపిపి కొండూరు భవాని పవన్ కుమార్, మాజీ జెడ్పిటిసి జటావత్ హరి నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంగిరేకుల నాగభూషణం, తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, గుండ్లపల్లి నర్సిరెడ్డి, పలు గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యరగండ్లపల్లి ఉపాధ్యాయుడు మూర్తికి అరుదైన అవకాశం

## -జాతీయ గణిత ఒలింపియాడ్‌లో పాల్గొన్న ఆర్‌ఎల్‌ఎన్ మూర్తి



మర్రిగూడ, సూర్య న్యూస్ :
నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం యరగండ్లపల్లికి చెందిన గణిత ఉపాధ్యాయుడు ఆర్‌ఎల్‌ఎన్‌మూర్తికి అరుదైన అవకాశం లభించింది. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఈనెల 13 నుంచి 17వరకు నిర్వహించిన జాతీయ గణిత ఒలింపియాడ్ కార్యశాలలో పాల్గొనే అవకాశం మూర్తికి దక్కింది. ఈ కార్యశాల జాతీయస్థాయిలో గణిత ఒలింపియాడ్ సమస్యలను ఎలా సాధించాలి, విద్యార్థులలో గణిత ఒలింపియాడ్ పట్ల అవగాహన కల్పించడంపై చర్చించినట్లు మూర్తి తెలిపారు. తార్కిక ఆలోచన, వివిధ గణిత సమస్యల సాధనపై విద్యార్థులకు అవగాహన కల్పించడంపై చర్చించారు. విద్యార్థులకు గణితంపై అభిరుచి పెంపొందించే దిశగా మెలుకువలు నేర్పించాలన్నారు. సంఖ్యా వ్యవస్థ, జామెట్రీ, బీజగణితము, ప్రస్తారాలు, సంయోగాలు, అసమానతలు సంబంధించిన అంశాలపై ఐదురోజుల పాటు కూలంకశంగా చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి, డీసీఈబీ సెక్రెటరీ కొమ్ము శ్రీనివాసు, మండల విద్యాధికారి బి. శ్రీనివాస్, యరంగండ్లపల్లి ఉన్నతపాఠశాల హెచ్‌ఎం మాలతి, గణిత అభిమానులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పూర్వ విద్యార్థులు అభినందనలు తెలియజేసినట్లు మూర్తి తెలిపారు. అలాగే ఓమీ బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ వివిధ దశల్లో నిర్వహించే ప్రతిష్టాత్మక గణిత ఒలింపియాడ్‌లో మన రాష్ట్ర విద్యార్థులు కూడా పాల్గొని జాతీయ స్థాయిలో మంచి ఫలితాలు సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# కొండమల్లేపల్లి పట్టణంలో చత్రపతి శివాజీ మహారాజ్ గారి విగ్రహం ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతీ ఈఓ కి ప్రతి పత్రం అందజేసిన శివాజీ ఉత్సవ సమితి



కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ జనవరి 21రోజుకు వేలమంది ప్రయాణం చేసే నిత్యం రద్దీగా ఉండే కొండమల్లేపల్లి పట్టణం లో చత్రపతి శివాజీ మహారాజ్ గారి విగ్రహం పెట్టాలని శివాజీ ఉత్సవ సమితి నిర్ణయించుకుని ఈరోజు కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ ఈవో కి ఇట్టి విగ్రహ నిర్మాణానికి స్థలం మరియు అనుమతి కేటాయించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది హైందవ సమాజాన్ని ఏకం చేసి హిందుత్వం కోసం పోరాటం చేసిన శివాజీ మహారాజ్ గారి విగ్రహ ఏర్పాటుకు ప్రతి ఒక్క హిందువు పార్టీలకతీతంగా కులాలకతీతంగా సానుకూలంగా స్పందించి సహకరించగలరని ఉత్సవ సమితి కోరిందిఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ శేఖర్ యాదవ్, శ్రీను, మల్లేష్, దాసు, లింగం, భరత్,సాయి,సురేష్, అనిల్,నాని,కిరణ్, శంకర్, బన్నీ,యాదయ్య, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్‌లో మరో కిడ్నీ రాకెట్




హైదరాబాద్,జనవరి 2
హైదరాబాద్‌లో మరో కిడ్నీ రాకెట్ బట్టబయలు అయ్యింది. ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో జరుగుతున్న గుట్టును పోలీసులు రట్టు చేశారు. సరూర్‌నగర్ డివిజన్‌లోని అలకనంద మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో కిడ్నీ రాకెట్ వ్యవహారం కలకలం రేపింది. అనుమతి లేకుండా ఆసుపత్రి నిర్వహణ, కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయన్న సమాచారంతో మంగళవారం సాయంత్రం ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య, డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు.. సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన అమాయకులకు డబ్బులు ఆశ చూపి, ఇతర ప్రాంతల నుంచి డాక్టర్లను తీసుకొచ్చి కిడ్నీ మార్పిడి చికిత్సల ద్వారా డబ్బులు దండుకుంటున్నారు. ఈ విషయం బయటికి వెలుగు చూడటంతో వైద్యారోగ్య శాఖ అధికారులు ఆసుపత్రికి చేరుకుని పోలీసుల సహకారంతో తనిఖీలు చేపట్టారు. తమిళనాడుకు చెందిన ఇద్దరు, కర్ణాటకకు చెందిన ఇద్దరికి కిడ్నీ మార్పిడి చికిత్సలు జరిగినట్టు పోలీసులు గుర్తించారు. తమిళనాడుకు చెందిన ఇద్దరు మహిళలు కిడ్నీలు ఇవ్వగా.. వాటిని కర్ణాటకకు చెందిన ఇద్దరు రోగులకు అమర్చినట్టు దర్యాప్తులో తేలింది. కిడ్నీ దాతలతో పాటు, ఇద్దరు రోగులను నాలుగు అంబులెన్స్‌లలో పోలీసులు సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు.

ఆరు నెలల క్రితమే అలకనంద ఆసుపత్రి ప్రారంభమైందని, ఇద్దరు వైద్యులతో చిన్న.. చిన్న శస్త్ర చికిత్సలకు మాత్రమే అనుమతి ఉన్నట్టు పోలీసులు చెబుతున్నారు. ఇటీవలే వారికి కిడ్ని మార్పిడి చికిత్స జరగడంతో రోగులు అనారోగ్యానికి గురికాకుండా ముందు జాగ్రత్త చర్యగా సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించినట్టు చెప్పారు.

# దావోస్‌లో తెలంగాణ పెట్టుబడుల వేట




హైదరాబాద్,జనవరి 21 దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో తెలంగా ణ రాష్ట్రానికి పెట్టుబ డుల వేట ప్రారంభమైంది. ఈ మేరకు ప్రభుత్వం తొలి ఒప్పందం కుదుర్చుకుంది. దావోస్‌లో యూనిలీవర్ సీఈఓ హీన్ షూమేకర్, చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉయిజెన్‌తో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి , ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు ,అధికారుల బృందం మంగళవారం సమావేశమ య్యారు. యూనిలీవర్ వంటి గ్లోబల్ దిగ్గజ సంస్థ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం, వ్యాపార అవకాశాలపై సీఎం రేవంత్ బృందం చర్చించారు. ఈ మేరకు దావోస్ పర్యటనలో తొలి ఒప్పందం చేసుకున్నారు. యూనిలివర్ కంపెనీ గ్లోబల్ సీఈవోతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జరిపిన చర్చలు విజయవంతమయ్యాయని తెలంగాణ ప్రతినిధుల బృందం తెలిపారు. వినియోగ వస్తువుల తయారీలో ప్రపంచంలోనే పేరొందిన బ్రాండ్‌లలో ఒకటైన యూనిలీవర్ తెలంగాణలో పెట్టుబడులకు సంసిద్ధత వ్యక్తం చేసిందని చెప్పారు. తెలంగాణలో తయారీ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ప్రపంచ దిగ్గజ సంస్థ యూనిలీవర్ ఒప్పందం కుదుర్చుకుందని అన్నారు. కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు అంగీకరించిందని చెప్పారు. తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేసిందని సీఎం రేవంత్ బృందం పేర్కొన్నారు.